

చినుకు జాడేది..?

- జూన్ ప్రారంభమై పదిరోజులు
- ఆశించిన స్థాయిలో కురవని వానలు
- దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు
- ఇప్పటికీ తగ్గని ఎండలు, తీవ్రమైన వడగాలులు
- వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

జూన్ మొదటివారంలో రావాల్సిన రుతుపవనాలు పది రోజులైనా జాడ లేవు. ఇప్పటికీ ఎండలు, వడగాలులు తగ్గుముఖం పట్టలేదు. వర్షాలకోసం చేలు, పొలాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆందోళనలో ఉన్నారు. రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. గడిచిన మే చివరి వారం తీవ్రమైన గాలి, అకాల వర్షాలు కురిసాయి. గతేడాది జూన్‌లో ప్రారంభైన వర్షాలు ఈ ఏడాది మాత్రం జూన్ రెండు వారాలు గడస్తున్నా కూడా జాడ లేవు.

- ఆసిఫాబాద్

రోహిణి కార్తె పోయింది. ప్రస్తుతం మృగశిర నడుస్తోంది. అయినా చినుకు జాడలేదు. ఎండలు తగ్గడం లేదు. నిజానికి జూన్ రెండోవారం వరకు రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరించాలి. సాధారణంగా జిల్లాలో జూన్‌లో 60 నుంచి 70మిల్లీమీటర్ల వర్షాలు కురుస్తాయి. కానీ ఇప్పటివరకు జిల్లాలో 20మిల్లీమీటర్ల వర్షాలు మాత్రమే కురిసాయి దీంతో సాధారణం కన్నా తక్కువ వర్షాపాతం నమోదయ్యే పరిస్థితి కనబడుతోంది. జూన్ మొదటి వారం నుంచే తొలకరి జల్లులు ప్రారంభం కావాలి. ఒకటి,రెండు రోజులు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినా మళ్లీ జిల్లాలో మాత్రం మబ్బుల జాడ కనబడటం లేదు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రైతులు పొలాలు, చేలు సిద్ధం చేసుకుని వానల కోసం ఎదురు చూస్తున్నారు. గత నెలలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ పడ్డాయి. దీంతో ఆయాప్రాంతాల్లో రైతులు దుక్కులను సిద్ధం చేసుకున్నారు. వానలు పడగానే విత్తనాలు పెట్టేందుకు రెడీగా ఉన్నారు. కానీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడంలేదు. దీంతోసాగుకు రైతులు భయ పడుతున్నారు. వర్షాలు కురిస్తే కానీ ఏం చేసే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

చేలను సిద్ధం చేసుకున్న పత్తి రైతులు..

జిల్లాలో పత్తి రైతులు ప్రస్తుతం తమపంట చేనులను సిద్ధం చేసుకున్నారు. ప్రతి ఏడాది తొలకరి మబ్బులు వచ్చిన తరువాత పొడి దుక్కుల్లోనే విత్తనాలు పెట్టేవారు. ఈసారి మబ్బుల జాడ లేకపోవడంతో పొడి దుక్కుల్లో విత్తనాలు వేసేందుకు రైతులు మొగ్గు చూడం లేదు. గతేడాది ముందుగా వానలు రావడంతో జూన్ మొదటి వారంలోనే చాలామంది పత్తి రైతులు విత్తనాలు వేశారు. ఈ సారి అటువంటి పరిస్థితి లేదు. ఒక వేళ రైతులు ధైర్యం చేసి విత్తనాలు వేద్దామనుకున్నా తరువాత వానలు రాకపోతే పరిస్థితి ఏంటనే ఆలోచనలో ఉన్నారు. ఒక వాన కురిసిన తరువాత విత్తనాలు వేస్తే ఆ తరువాత వానలు మందగిస్తే మొదటికే మోసం వస్తుందని అనుకుంటున్నారు. వానలు విస్తారంగా కురిసే పరిస్థితి ఉంటేనే పత్తి విత్తనాలు విత్తుకోవాలనే ఆలోచనలో రైతులు ఉన్నారు. కొన్ని మండలాలలో రైతులు కురిసిన కొద్దిపాటి వర్షాలకే విత్తనాలు విత్తి వర్షాలకోసం ఎదురు చూస్తున్నారు.

భూగర్భ నీటికి కటకటే..

ఈ ఏడాది ఎండలు దంచి కొట్టడంతో భూగర్భజలాలు కూడా అడుగంటి పోయాయి. మళ్లీ వానలు కురిస్తే తప్పా భూరగ్భజలాలు పెరిగే అవకాశాలు కనిపించడం లేదు. పంటకాలం లేటవుతుందని బోర్ల సహాయంతో పంటను పండిద్దామనుకుంటున్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. చెరువులు చుక్క నీరులేకుండా ఎండిపోయాయి. ఆయకట్టు రైతులు కూడా వానలు కురిస్తేనే వరిసాగు చేయనున్నారు.

రైతులు వర్షాలు పడే వరకు ఆగాలి..

ఖాదర్‌హుస్సేన్, వ్యవసాయాధికారి, ఆసిఫాబాద్



రైతులు తొందర పడవద్దు. వర్షాలు పడే వరకు ఆగాలి. ఒకటి రెండు తేలికపాటి వర్షాలకు విత్తనాలు నాటితే ఆ తరువాత వర్షాలు పడకపోతే విత్తనాలు మురిగిపోయే అవకాశాలు ఉన్నాయి. దీంతో మళ్లీ విత్తనాలు నాటుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతాయి. దీంతో రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పంట సాగు కోసం రైతులు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే మంచిది.

జిల్లాలో 4,60,196 ఎకరాల్లో పంటల సాగు..

జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 4,60,196ఎకరాల్లో వివిధరకాల పంటలు సాగవుతాయని అంచనాలు వేశారు. సాధారణ సాగుకుమించి పంటలు సాగయ్యే అవకాశం ఉందని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అయితే వీటిలో పత్తి 3.5లక్షల ఎకరాలు, వరి59,212ఎకరాలు సాగవుతుందని అధికారులు అంచనాలు వేశారు. మొక్కజొన్న 742ఎకరాలు, జొన్న 680ఎకరాలు, పెసర 1700ఎకరాలు, మినుములు 163ఎకరాలు, కంది 38,239 ఎకరాలు సాగవుతున్నట్లు అంచనాలు రూపొందించారు. అలాగే సోయబీన్ 6089 ఎకరాలు, మిరప3173 ఎకరాలు, వేరుశెనగ 178ఎకరాలు, ఆముదాలు 10 ఎకరాలు, నువ్వులు 10ఎకరాలు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనాలు రూపొందించారు.


దుక్కులు దున్నుతున్న రైతు

ప్రాణహిత ప్రాజెక్టును నిర్మిస్తే ఉత్తర తెలంగాణకు మేలు

- హైదరాబాద్ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు


మాట్లాడుతున్న రిటైర్డ్ ఇంజనీర్ల సంఘప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు

కౌటాల, జూన్ 12 : మండలంలోని తుమ్మిహేట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మిస్తే ఉత్తర తెలంగాణకు మేలు జరుగుతుందని హైదరాబాద్ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. బుధవారం వారు తుమ్మిహేట్టి ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టు పనులు చేపడితే తుమ్మిహేట్టి నుంచి ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారానే నీటిని తరలించే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంలో ఇరిగేషన్ అధికారులకు, సీఎం రేవంత్ రెడ్డికి త్వరలోనే వివరిస్తామన్నారు. తుమ్మిహేట్టి వద్ద 148మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేసేందుకు గతంలో మహారాష్ట్రతో ఒప్పందం జరిగిందని కూడా వివరించారు. కాళేశ్వరం ఫెయిల్యూర్ ప్రాజెక్టు అవుతుందని గతంలోనే తాము పేర్కొన్నట్టు వివరించారు. తుమ్మిహేట్టి వద్ద ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ తాటిచెట్టు ఎత్తు మునిగేస్థాయి నీరు ఉండటం గొప్ప విషయమన్నారు. ఇక్కడ ప్రాజెక్టు కడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే శాసనసభ సమావేశాల్లో ఈఅంశాన్ని ప్రస్తావిస్తామన్నారు. కేంద్రంనుంచి 60శాతం నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎస్‌ఈ భీమయ్య, పుల్లారెడ్డి, శ్రీరాం రెడ్డి, చీఫ్ ఇంజనీర్ రఘుమారెడ్డి, వెంకటయ్య, హన్మంత్‌రెడ్డి, వెంకటరమణ, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ


బెజ్జూరులో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 12: ఆసిఫాబాద్ జడ్పీఎస్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో బుధవారం జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, వీవో అధ్యక్షురాలు స్వరూపతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు సుభాష్‌బాబు, పెంటు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి/బెజ్జూరు/తిర్యాణి/కెరమెరి/రెబ్బెన/సిర్పూర్(టి)/పెంచికలపేట/దహెగాం/వాంకిడి/సిర్పూర్(యు)/కౌటాల: మండల కేంద్రాలు, గ్రామాల్లోని జడ్పీఎస్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం ప్రజాప్రతినిధుల, ప్రధానోపాధ్యాయులు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమంతప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. చింతలమానేపల్లిలో జరిగిన కార్యక్రమంలో డీటీ ముష్కూర్‌అలీ, ఎంపీపీ నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవి, వెంకయ్య, ప్రధానోపాధ్యాయులు జయరాజ్, ఖమర్, ఉపాధ్యాయులు, బెజ్జూరులో ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా, నాయకులు జావీద్, హెచ్ఎం సునీత,కార్యదర్శులు,తిర్యాణిలోఎంఈవో వెంకటేశ్వరస్వామి, ప్రధానోపాధ్యాయుడు వినోద్, విద్యార్థుల తల్లిదండ్రులు, కెరమెరి మండలకేంద్రంలో ఎంపీపీ మోతీరాం, వైస్‌ఎంపీపీ కలాం, ఎంపీటీసీ ఇష్తెకార్ అహ్మద్, లెండిగూడలో ఎంపీడీవో, కార్యదర్శిమల్లేష్, రెబ్బెనలో ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఎంపీటీసీ దుర్గం శ్రీవాణి, ప్రధానోపాధ్యాయుడు మహేష్, సిర్పూర్(టి)లో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, పెంచికలపేటలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో అల్బర్ట్, ఎంపీవో గంగాసింగ్, దహెగాంలో ఎంపీడీవో రాజేందర్, హెచ్ఎంలు కిషన్‌రావు, వీరశంకర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ధనుంజయ్,ఎస్ఎంపీచైర్మన్ మల్లేష్, వాంకిడిలోఎంపీపీ విమలాబాయి, జడ్పీటీసీ అజయ్, తహసీల్దార్ దేవ్‌పాండే రోహిత్, ఎంపీడీవో వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు ధర్మబాయి, కౌటాలలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో నస్రుల్లాఖాన్ పాల్గొన్నారు.

మూతపడిన పాఠశాల పునఃప్రారంభం

సిర్పూర్(టి), జూన్ 12: మండలంలోని పూసుగూడ గ్రామంలో అయిదు సంవత్సరాలుగా మూతపడి ఉన్న గిరిజనపాఠశాలను బుధవారం బడిబాటలో భాగంగా ఐటీడీఏ ఎస్‌సీఆర్పీ పోచానీ తెరిపించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికితిరిగి 21మందిని గుర్తించి పాఠశాలలోచేర్పించి పుస్తకాలు, ఏకరూపదుస్తులు అందజేశారు. ఇక్కడ వేరే మండలం నుంచి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సీఆర్టీని డిప్యూటేషన్‌పై నియమించామన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కాగజ్‌నగర్, జూన్ 12: మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన వివాహిత కృష్ణవేణి రెండురోజుల కిత్రం అనారోగ్యంతో కాగజ్‌నగర్‌లోని ఓ ప్రయివేటు నర్సింగ్‌హోంలో చేరింది. బుధవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా ఆస్పత్రి నిర్వాహకుల వల్లే మరణించిందని కృష్ణవేణి కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ రాంబాబు, ఎస్సై సోనియా సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు, ఆస్పత్రి నిర్వాహకులతో మాట్లాడి ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

కాగజ్‌నగర్, జూన్ 12: కాగజ్‌నగర్ సర్‌సిల్క్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు బుధవారం గాయాలయ్యాయి. పాఠశాలలో ఉన్న అల్లనేరేడు చెట్టును అవినాశ్ మండల్, అంకన్న ఎక్కారు. ప్రమాదవశాత్తు ఇద్దరు కిందపడటంతో గాయలయ్యాయి. అవినాశ్ మండల్‌కు తలకు గాయంకావటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.అంకన్నకుచేతికిగాయాలయ్యాయి.

అటవీ అధికారుల దాడులు ఆపాలి

ఆసిఫాబాద్ రూరల్,జూన్ 12: పోడుభూములు సాగుచేస్తున్న పేద రైతులపై అటవీఅధికారుల దాడులు, అక్రమకేసులు అరికట్టాలని కోరుతూ బుధవారం మంత్రిసీతక్క, కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులపై అటవీఅధికారుల దాడులు చేస్తున్నారని అన్నారు. అంకుశాపూర్ గ్రామంలో రైతులకు 2005లో అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని అయినా అటవీ అధికారులు భూములు లాక్కొంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, తిరుపతి, జె.తిరుపతి, లింగయ్య, పోచయ్య, బుద్దాజీ, లక్ష్మణ్, సాంబయ్య, భీంరావు, నగేష్, బాబాజీ, వసంతరావు, గణపతి, హరిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇళ్లు నిర్మిస్తే కఠిన చర్యలు

జైనూర్, జూన్ 12: జైనూరు ఏజెన్సీలో లేఅవుట్ల పేరట అక్రమంగా ఇళ్లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీవో ప్రభుదయ పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో బుధవారం గిరిజనేతర ప్రముఖులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలకేంద్రంలో గిరిజనేతరులు ఇండ్లు నిర్మించుకోవడం గిరిజన చట్టాలకు విరుద్ధమన్నారు. అదేవిధంగా ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో ప్రభుదయ గిరిజనేతరుల నుంచి ముడుపులు తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇస్తు న్నారని కొందరు దుష్ప్రచారం చేయడం సరైంది కాదన్నారు.

పురాతనగిడ్డంగి, అక్రమవెంచర్లపైచర్యలు తీసుకోవాలి

సిర్పూర్(టి), జూన్ 12: మండలకేంద్రంలోని సోన్‌పేట పాఠశాలలోగల పురాతన వ్యవసాయ గిడ్డంగి సామగ్రి మాయం, ప్రభుత్వస్థలాల్లో వెలుస్తున్న వెంచ ర్లపై అధికారులు విచారణ జరపాలని సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ అధ్యక్షతనఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవ సాయాధికారి మధులత మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా సభ్యులు ఒక్కసారిగా లేచి సోన్‌పేటపాఠశాలలో పురాతన వ్యవసాయ గిడ్డంగి సామగ్రి ఎలా మాయం అయిందని ఈ విషయంలో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి విచారణ జరపాలని సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమవెంచర్లు వెలుస్తున్నాయని దానిపైకూడా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. విద్యుత్ శాఖఏఈ ఇర్ఫాన్ అహ్మద్ మాట్లాడుతూ 24గంటలపాటు విద్యుత్ అందేలా కృషి చేస్తామన్నారు. ఏపీవో చంద్ర య్య మాట్లాడుతూ మండలంలో 7565 ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని, ఈ ఏడాది 16నర్సరీల్లో రెండు లక్షల మొక్కలునాటే లక్ష్యం ఉందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి జాబ్‌కార్డులు అందజేశారు. ఆయాశాఖల అధికారులు తమనివేదికలను చదివివినిపించారు. సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం దుర్గయ్య, ఏఈ మనోహర్, ఎంపీటీసీలు సోహెల్ అహ్మద్, తుకారాం, మంగిలాల్, సరిత, తాహెరాబేగం పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి బాలిక ఆత్మహత్య

తిర్యాణి, జూన్ 12: మండలంలోని భీంజిగూడ గ్రామ పంచాయ తీలోని బుగ్గకోలాంగూడ గ్రామానికిచెందిన ఇంద్రుబాయి (16)అనేబాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గకోలాంగూడ గ్రామానికి చెందిన ఆత్రం భీంబాయికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. అందులో నలుగురికి వివాహమై వేర్వేగ్రామాల్లో జీవిస్తుండగా చిన్నకూతురు ఇంద్రుబాయి తల్లితో ఉంటూ కూలిపనులు చేస్తోంది. ఈ క్రమంలో ఇంద్రుబాయికి సమీప బంధువైన మడావి జాడితో పరిచయం ఏర్పడింది. తరుచూ ఆమె అతనితో ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేది. ఈ విషయం కుటుంబసభ్యులకు తెలిసి మందలించారు. అయినా ఆమెలో మార్పురాలేదు. మంగళవారం తల్లి భీంబాయి బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంద్రుబాయి ఇంటిలో కనిపించలేదు. దీంతో హైరానాపడ్డ ఆమె చుట్టుపక్కల వాళ్లని అడిగి ఇంద్రుబాయి సమాచారం తెలుసుకుంది. ఇంద్రుబాయి గ్రామానికి సమీపంలో ఉన్న కొండపైకి ఎక్కి ఫోన్ మాట్లాడుతుందని వారు తల్లితో తెలిపారు. వెంటనే ఆమె అక్కడికి వెళ్లి ఇంద్రుబాయిని మందలిం చింది. కొండపై నుంచి కోపంతో వచ్చిన ఇంద్రుబాయి ఇంట్లో ఉన్న పురుగుల మందు డబ్బాను చేతిలో పట్టుకుని చేనులోకి వెళ్లి తాగింది.గమనించిన గ్రామస్థులు, కుటుంబసభ్యులు హుటాహుటినా ఇంద్రుబాయిని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లి భీంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఆసిఫాబాద్, జూన్ 12: మహాత్మజ్యోతి బాపూలే అవార్డు గ్రహీత అవిడపు ప్రణయ్‌ని బుధవారం పద్మశాలిసంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆసిఫాబాద్‌కుచెందిన ప్రణయ్ మహాత్మజ్యోతి బాపూలే అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆంజనేయులు, లింగయ్య, శ్రీకాంత్, ధర్మయ్య పాల్గొన్నారు.

రేపు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చింతలమానేపల్లి, జూన్ 12: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు విజయవంతం చేయాలని కోరారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, హాజరైన వివిధ శాఖల అధికారులు

ఆసిఫాబాద్, జూన్ 12: వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధులతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, అదనపుకలెక్టర్లు దీపక్ తివారి, వేణు, ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎమ్మెల్సీ దండెవిఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి జిల్లాలోని అన్నిశాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజాప్రతినిదులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. జిల్లాలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా రాబోయే మూడునెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో వర్షాకాలం అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యలోపం లేకుండా దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున క్లోరినేషన్, శాని టేషన్ పై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున వసతి గృహాలు,పాఠశాలలను పరిశుభ్రంగా ఉండేలా అధికారులు దృష్టిసారించి కిందిస్థాయి అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ముంపు గ్రామాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచులు లేనందున ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్న అధికారులే ప్రత్యేకచొరవ తీసుకోవాలన్నారు. వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని డీఎంహెచ్‌వో తుకారాం మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు ప్రత్యేక అలవెన్సులు చెల్లించే విధంగా సీఎంను కోరతామన్నారు. నకిలీ విత్తనాలను అమ్మినా, అధిక ధరలకు విక్రయించినా వారిపై చర్యలు తీసుకోవాలని అవసరమైతే పీడీ యాక్టు కేసులు నమోదు చేయాలని జిల్లావ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రావును అదేశించారు. జిల్లాలో చిన్నచిన్న వాగులు, వంకలపై ఐరన్ వంతె నల నిర్మాణాలపై ఇంజనీరింగ్‌శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇలాంటి వంతెనలను ములుగు జిల్లాలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో కూడా అలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఆదిశగా దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పోడు భూముల విషయంలో అటవీ అధికారులు పాత భూముల జోలికి వెళ్లవద్దని సూచించారు. అధికారులు ఆసిఫాబాద్‌ను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి అధిక నిధులు కేటాయిస్తామని ఆమె పేర్కొన్నారు.

అనంతరం ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో మనఊరు మనబడి పనులు చేపట్టినా నేటికి బిల్లులు రాలేదని పెండింగ్ బిల్లులను చెల్లించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యో గాల భర్తీలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో అన్ని వసతులు ఉన్నప్పటికి సీజేరియన్ అపరేషన్లు నిర్వహించడంలేదని, ప్రైవేటు అంబులెన్స్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.



కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

మందమర్రిరూరల్(కాసిపేట), జూన్ 12: సింగరేణి కార్మికులకు 35శాతం లాభాలవాటా చెల్లించాలని ఏఐటీయూసీ యూనియన్ గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్‌చేశారు. బుధవారం కాసిపేట2 గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా కార్మికులు సంస్థకు లాభాలను ఆర్జించి పెడుతున్నారన్నారు. కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సలేంద్ర సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

మందమర్రిటౌన్: ఎన్నికలసమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కార్యదర్శి భీమనాధుని సుదర్శన్ డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రి ఏరియాలోని గనులపై అధికారులకు వినతి పత్రాలు అందించారు. కార్యక్రమంలో రాజేష్‌యాదవ్, తిరుపతి, కోటయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపర్చాలి

మందమర్రిరూరల్(కాసిపేట): బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపర్చాలని ఏఐటీయూసీ నాయకులు బుధవారం కాసిపేట1వ గనిపై నిరసన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో స్పెషలిస్టు వైద్యులు, సిబ్బందిని నియమించాలని, అన్నిరకాల రోగులకు వైద్యం అందించాలని సూచించారు. అనంతరం గనిమేనేజర్‌కు వినతిపత్రం అందించాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.

హెచ్ఆర్ వేధింపులు మానుకోవాలి


ఎస్టీపీపీ పర్సనల్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టు కార్మికులు

జైపూర్, జూన్ 12: ఎస్టీపీపీలోని పవర్‌మేక్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై హెచ్ఆర్ మధు వేధింపులు మానుకోవాలని బుధవారం ఎస్టీపీపీ పర్సనల్ మేనేజర్ రామశాస్త్రికి కాంట్రాక్టు కార్మికులు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పవర్‌మేక్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను హెచ్ఆర్ చులకనగా మాట్లాడుతున్నాడని, సమస్యలు పరిష్కరించాలని కోరితే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా హెచ్ఆర్ వేధింపులు మానుకునేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, పాలమాకుల లింగారెడ్డి, రామగిరిరమేష్, సురేష్, మహ్మద్ పాల్గొన్నారు.

వయో పరిమితి పెంపుపై హర్షం

శ్రీరాంపూర్, జూన్ 12: కారుణ్య నియామకాల్లో వయోపరిమితి పెంపుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు హెచ్ఎంఎస్ ఏరియాకార్యదర్శి తిప్పారపు సారయ్య, ఉపాధ్యక్షుడు వి అనిల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం 35ఏళ్ల నుంచి 40ఏళ్లకు పెంచడం వల్ల 300మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. అయితే వయోపరిమితి పెంపును తామ మాత్రమే చేసినట్లు కొన్ని యూనియన్లు గనులపై సంబరాలు చేసుకుంటున్నాయని, ఈ విధానం సరికాదన్నారు. ఇది కార్మికులను తప్పుదోవ పట్టించడమేనని వారు అభిప్రాయపడ్డారు.


సమస్యలపై నిరంతర పోరాటం

శ్రీరాంపూర్, జూన్ 12: సింగరేణి కార్మికసమస్యలపై తాము నిరంతరం పోరాడుతున్నట్లు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు అన్నారు. ఆర్కే7 గనిపై బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుర్తింపు హోదా లేకపోయినా ప్రభుత్వ పెద్దలను, సింగరేణి సీఎండీని కలిసి తాము ఎన్నో సమస్యలను వారి దృష్టికి తీసుకుపోతున్నామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, జాతీయ సమితి సభ్యుడు సిహెచ్ భీంరావు, కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి గరిగె స్వామి పాల్గొన్నారు.

ఆర్కే7లో గాయపడిన కార్మికుడు

శ్రీరాంపూర్, జూన్ 12: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7 గనిలో బుధవారం ఉదయం ఓ కార్మికుడు గాయపడ్డాడు. మల్లెపూల అనిల్ కుమార్ అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు మొదటిషిఫ్ట్‌లో టెండాల్ యాక్టింగ్ వెళ్లాడు. హాలర్ ఫిక్స్ చేస్తున్న క్రమంలో సుమారు ఒంటిగంట సమయంలో తాడు కాళ్లపైకి రావడంతో వెనక్కితిరిగాడు. అదే సమయంలో రెసిస్టెంట్(రేకులాంటిది) కాలుకు బలంగా తాకడంతో కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వెంటనే ఆర్కే8 డిస్పెన్సరీకి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం ఎక్స్‌రే, మెరుగైన వైద్యంకోసం రామకృష్ణాపూర్‌లోని ఏరియాఆస్పత్రికి తరలించారు. అయితే పని స్థలంలో సరైన రక్షణచర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదం జరిగినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00am
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
మల్లికార్జున - కూకట్‌పల్లి 8.00am | భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am | లక్ష్మీ క.మం 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am | భుజంగ 70 - జీడిమెట్ల 8.00am
శ్రీరాములు - మూసాపేట 8.00am | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 10.40am | ఎంజీబీఎస్ సినీప్లెక్స్ - నారపల్లి 10.50pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm | జీవీకే - మదీనగూడ 4.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am | నెక్సస్ సత్వ - కావాడిగూడ 10.40pm
ఎస్ఎన్ సినిమాస్ - మలాపూర్ 4.20pm | సినీపోలిస్ - బాలానగర్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45
శ్రీలక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అయోధ్యనగర్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
INOX జీవీకే - మదీనగూడ 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm
SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662

పనులను వేగవంతం చేయాలి

మందమర్రిరూరల్, జూన్ 12: గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ సూచిం చారు. బుధవారం మండలంలోని శంకర్‌పల్లి , ఎమ్మెల్యే కాలనీ, పొన్నారం, సారంగపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. పాఠశాలల్లోని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పొన్నారం, వెంకటా పూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. పొన్నారంలోని పీహెచ్‌సీని సందర్శించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


దండేపల్లి,జూన్ 12: గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తుందని దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్‌బుకలు, స్కూల్ యూనిఫామ్‌లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగరాణి, ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల
యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్
ఇది పక్కా మీ సినిమా




లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
AAVISHKAR MOVIES CREATIONS 7330891221

SUPER HIT నేడే చూడండి



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50pm | ఏషియన్ మాల్ - ఉప్పల్ 2.35pm
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 4.25pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.55am
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30am | ఏషియన్ శివ - దిల్‌సుఖ్‌నగర్ 1.35pm
గలేరియా - పంజాగుట్ట 7.10pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
బిగ్‌బజార్ - హైటెక్‌సిటీ 11.10am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20am | ఎంజీబీఎస్ సినీప్లెక్స్ - నారపల్లి 10.45am
పివిఆర్ - మూసారాంబాగ్ 11.10am | సినిపోలిస్ - బాలానగర్ 11.00am
జీవీకే - మదీనగూడ 4.35pm | సినిపోలిస్ - చందానగర్ 11.00am
నెక్సస్ సత్వ - కావాడిగూడ 2.20pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 10.20am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ప్రజా రక్షణే ధ్యేయం

హాజీపూర్, జూన్ 12: ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ప్రజా రక్షణే ధ్యేయమని కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. వరదలు, లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని రక్షించడంకోసం 40మంది పోలీసు సిబ్బంది హైద్రాబాద్‌లోని ఎన్‌డీఆర్ఎఫ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారితో బుధవారం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లాలో వర్షాలకాలంలో కురిసే వర్షాలకు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై ఆస్తి, ప్రాణనష్టం జరుగుతుందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారికి కాపాడేందుకు కావాల్సిన వస్తువులను కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు చేశామని చెప్పారు. 44 మంది సభ్యులతో ఫ్లడ్ రెస్క్యూటీం తయారు చేశామని చెప్పారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, గోదావరి ఖని ఏసీపీ రమేశ్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, మంచిర్యాల రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, సీఐ అజయ్‌బాబు, ఆర్ శ్రీనివాస్, వామనమూర్తి, దామోదర్, రామగుండం, హాజీపూర్ ఎస్‌ఐలు సతీష్, సురేష్, పాల్గొన్నారు.

హాజీపూర్: జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్‌ల సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని గుడిపేట గ్రామంలో సర్వే ప్రక్రియలో భాగంగా స్వయంగా యాప్‌లో వినియోగదారుల వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నల్లా కనెక్షన్‌లు కలిగిన నివాసాలు, ఇంకా ఇవ్వాల్సిన నల్లా కనెక్షన్‌లు, నూతనంగా నిర్మించబడడిన నివాసాలకు ఇవ్వాల్సిన నల్లా కనెక్షన్‌లు ఇతర పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయనున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఆలస్యం?

నీట్-2024పై రగడే కారణం!.. తెలంగాణలో 56 కాలేజీల్లో 8,515 ఎంబీబీఎస్ సీట్లు

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వైద్య విద్యకు సంబంధించి ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ ఈ ఏడాది ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. నీట్-2024పై దేశ వ్యాప్తంగా జరుగుతున్న రగడే ఇందుకు కారణం. నీట్ మార్కులపై ఇప్పటికే సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. నీట్-2024ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిల్‌ను కోర్టు తోసిపుచ్చింది. కానీ, నీట్ విషయంలో మరిన్ని కేసులు పడే అవకాశం ఉందని, విషయం అంత త్వరగా తేలేట్లుగా కనిపించడం లేదని జాతీయ వైద్య విద్య కమిషన్(ఎన్ఎంసీ) అధికారులు రాష్ట్ర వైద్య విద్య ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. మరోపక్క, దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, వాటిలోని సీట్ల వివరాలను ఎన్ఎంసీ తన వెబ్‌సైట్‌లో పెట్టింది. విద్యార్థులు ఆయా కళాశాలల్లోనే చేరాలనే పేర్కొంది. ఎన్ఎంసీ వెబ్‌సైట్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు కలిపి తెలంగాణలో 56 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో మొత్తం 8,515 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి.

కొత్త కాలేజీల సంగతేంటో?

రాష్ట్రం ప్రభుత్వం దరఖాస్తు చేసిన కొత్త వైద్య కళాశాలల అనుమతిపై ఎన్ఎంసీ ఏటూ తేల్చడం లేదు. అనుమతి ఇస్తారో ? ఇవ్వరో కూడా స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో కొత్త కళాశాలల్లో ఈ ఏడాది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం అనుమానంగానే ఉంది. గద్వాల, వరంగల్(నర్సంపేట), యాదాద్రి, మేడ్చల్ (కుత్బుల్లాపూర్), నారాయణపేట్, ములుగు, మెదక్, రంగారెడ్డి(మహేశ్వరం) జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆగస్టు- సెప్టెంబరులో ఎన్ఎంసీకి దరఖాస్తు చేసింది. ఆయా కళాశాలలను వర్చువల్‌గా, స్వయంగా తనిఖీ చేసిన ఎన్ఎంసీ బృందాలు పలు లోపాలను ఎత్తి చూపి వాటిని సరిచేసుకోవాలని సూచించాయి. ఆ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లోపాలను సవరించింది. అయితే వైద్య కళాశాలలకు లెటర్ ఆఫ్ పర్మిషన్(ఎల్ఓపీ) ఇచ్చేముందు ఎన్ఎంసీ బృందాలు మరోమారు తనిఖీ చేస్తాయి. మరికొద్ది రోజుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఎన్ఎంసీ బృందాలు ఇప్పటిదాకా మళ్లీ తనిఖీలకు రాలేదు. నిజానికి, తాము ఎత్తిచూపిన లోపాలను సరి చేసుకున్నట్టు చూపించిన తర్వాత వాటికి సంతృప్తి చెందితేనే ఎన్ఎంసీ అనుమతి ఇస్తుంది. ఒకవేళ అనుమతి ఇవ్వకపోతే ప్రభుత్వం అప్పీలు చేసుకునే వీలుంటుంది. ప్రభుత్వ కళాశాల కాబట్టి సర్కారే గ్యారంటీగా ఉండి లోపాలను సవరించుకుంటామని లిఖితపూర్వక హామీనిస్తుంది. దాంతో ఎన్ఎంసీ అనుమతి మంజూరు చేస్తుంది. ఈ వ్యవహారానికి 20-30 రోజుల సమయం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. దీంతో త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరుతూ వైద్యవిద్య సంచాలకులు ఎన్ఎంసీకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎన్ఎంసీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. మరోపక్క, అనుమతుల విషయమై కొన్ని వైద్య కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి చర్చినట్టు సమాచారం.

గ్రూప్-1 మెయిన్స్ 7 రోజులు

(మొదటిపేజీ తరువాయి)

మీడియంలోనే రాయాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న సమయంలోనే ఏ మీడియంలో రాసేదీ తెలపాల్సి ఉంటుంది. ఒక పరీక్ష తెలుగులో, మరో పేపర్‌ను ఇంగ్లిష్‌లో రాయడానికి వీల్లేదు. అలా వేర్వేరు మాధ్యమాల్లో రాసినవారి పేపర్లను పరిగణనలోకి తీసుకోరు. రాష్ట్రంలో సుమారు 563 గ్రూపు-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను త్వరలోనే ప్రకటించనున్నారు. అందులో ఉత్తీర్ణులైనవారిని.. ఒక్కో పోస్టుకు 50 మంది అభ్యర్థుల చొప్పున మెయిన్ పరీక్షకు ఎంపిక చేయనున్నారు. మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచే అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేస్తారు. ఈ నియామకాల్లో ఏలాంటి ఇంటర్వ్యూలూ ఉండవు. మెయిన్ పరీక్షలకు సంబంధించిన వివరాలను కమిషన్ అధికారులు బుధవారం వెల్లడించారు. ఆ వివరాల ప్రకారం..

- పరీక్షల తొలిరోజు అయిన అక్టోబరు 21న క్వాలిఫైయింగ్ టెస్ట్ (జనరల్ ఇంగ్లిష్ పరీక్ష) నిర్వహించనున్నారు. అనంతరం ఇతర పేపర్ల పరీక్షలను నిర్వహిస్తారు. క్వాలిఫైయింగ్ టెస్ట్ కాకుండా మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.
- పరీక్షలన్నీ హైదరాబాద్, దాని చుట్టు పక్కల హెచ్ఎండీఏ పరిధిలోనే జరుగుతాయి.
- ప్రతిపేపర్‌లోనూ 150 మార్కులకు ప్రశ్నలుంటాయి.
- అభ్యర్థులు అన్ని పేపర్లూ రాయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పరీక్షకు గైర్హాజరైనా ఆ అభ్యర్థులు రాసిన ఇతర పేపర్లను పరిగణనలోకి తీసుకోరు.
- క్వాలిఫయింగ్ పరీక్షను 10వ తరగతి ప్రమాణాలతో నిర్వహిస్తారు. ఇతర పేపర్ల పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను ఇప్పటికే ప్రకటించారు.

ఇదీ షెడ్యూలు

తేదీ	పేపర్
అక్టోబరు 21	జనరల్ ఇంగ్లిష్
అక్టోబరు 22	జనరల్ ఎస్సే (పేపర్-1)
అక్టోబరు 23	చరిత్ర, కల్చర్ అండ్ జాగ్రఫీ (పేపర్-2)
అక్టోబరు 24	ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం-గవర్నెన్స్ (పేపర్-3)
అక్టోబరు 25	ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ (పేపర్-4)
అక్టోబరు 26	సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ (పేపర్-5)
అక్టోబరు 27	తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ (పేపర్-6)

గ్రూప్-1 ప్రిలిమినరీ కీ విడుదల

ఈ నెల 9వ తేదీన నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కీని విడుదల చేశారు. గురువారం (13వ తేదీ) నుంచి 17వ తేదీ మధ్య ఈ కీ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. కీపై అభ్యంతరాలుంటే.. 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తెలపాల్సిందిగా అభ్యర్థులకు అధికారులు సూచించారు.

నేడు లాసెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): లాసెట్ ఫలితాలను ఈ నెల 13వ తేదీన విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. గురువారం సాయంత్రం 3.30 గంటలకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఈ ఫలితాలను ప్రకటించనున్నారు.

నేటి నుంచి రెండోదశ దోస్త్

డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించి 13వ తేదీ నుంచి రెండో దశ దోస్త్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. మొదటి దశలో సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 15వ తేదీలో ముగియనుంది. 14,15వ తేదీల్లో అభ్యర్థులు తమ వెబ్‌ఆప్షన్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఔటర్.. బంగారు బాతే!

వాహనాల రద్దీతో నెల నెలా పెరుగుతున్న ఆదాయం

- ఏప్రిల్‌లో రూ.60 కోట్లు..
- మే నెలలో 62.7 కోట్ల రాబడి



హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు.. ఆదాయ పరంగా బంగారు బాతు అన్నది స్పష్టమవుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ఆదాయం భారీగా పెరుగుతోంది. ప్రతి నెలా హెచ్ఎండీఏ అధికారులు ఊహించని స్థాయిలో రాబడి వస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డును లీజుకు ఇచ్చే సందర్భంలో ఓ ప్రైవేటు ఏజెన్సీ మదింపు చేసిన ఆదాయ అంచనాలన్నీ తలకిందులవుతున్నాయి. అప్పుడు.. ఏడాదికి 2శాతం నుంచి 3శాతం వరకు ఆదాయం పెరుగుతుందని అంచనాలు వేయగా, ప్రస్తుతం ఒక్కో నెలకే 4శాతానికి పైగా పెరుగుతోంది. టోల్ చార్జీలు పెంచకముందే ఆదాయం ఈ స్థాయిలో పెరుగుతుండడంతో.. చార్జీల పెంపుతో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఔటర్ ఆదాయంపై అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాలు అక్షరసత్యాలు అని నిరూపితమవుతున్నాయి. గతేడాది ఔటర్ రింగ్ రోడ్డును హెచ్ఎండీఏ గత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఏటేటా భారీ ఆదాయాన్ని సమకూర్చే ఔటర్‌ను చాలా తక్కువ బిడ్‌కు 30 ఏళ్లకు లీజుకివ్వడాన్ని ప్రస్తావిస్తూ.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతోపాటు ఔటర్‌పై ఏటా పెరిగే ఆదాయ, వ్యయాలను అంచనా వేసి చూపిస్తూ.. రాష్ట్రానికి బంగారు బాతు లాంటి ఔటర్‌ను ప్రైవేటుపరం చేయడాన్ని పేర్కొంటూ 'బంగారు బాతు.. బలి' అనే శీర్షికతో కథనం ప్రచురించింది. ఈ కథనాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతోపాటు అప్పటి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. విపక్షాలకు అస్త్రంగా మారాయి. ఆ కథనాలన్నీ ఇప్పుడు అక్షరసత్యాలుగా నిరూపితమవుతున్నాయి.

టోల్ చార్జీల పెంపుతో సంబంధం లేకుండానే

ఔటర్‌ను ప్రైవేటు సంస్థకు అప్పగించిన సందర్భంలో ఆదాయాన్ని మదింపు చేసిన ఏజెన్సీ. ఏటా 2శాతం నుంచి 3శాతానికి అటు, ఇటుగా రాబడి పెరుగుతుందని అంచనాలు వేసింది. ముఖ్యంగా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్ల్యూపీఐ) ప్రకారం ఏటా టోల్ చార్జీల్లో చోటుచేసుకునే 4శాతం నుంచి 5శాతం పెంపుదల మేరకే ఆదాయం పెరుగుతుందని ఆ ఏజెన్సీ తేల్చింది. సాధారణంగా ఏప్రిల్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చే టోల్ చార్జీలతో ఆ ఆర్థిక సంవత్సరానికి ఆదాయం పెరుగుతుందని హెచ్ఎండీఏ అధికారులు కూడా అంచనాలు వేశారు. కానీ, ప్రస్తుతం టోల్ చార్జీలు పెంచకుండానే ప్రతి నెలా ఆదాయం పెరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.60.2 కోట్ల ఆదాయం రాగా, మే నెలలో రూ.62.7 కోట్లు వచ్చింది. అంటే దాదాపు రూ.2.5 కోట్లు పెరిగింది. ఒక్క నెలకే 4.2 శాతం పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల గతేడాది నుంచి కొనసాగుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ వాహనాల రద్దీ పెరుగుతుండడంతో ఆ మేరకు ఆదాయం పెరుగుతోంది. కాగా, డబ్ల్యూపీఐ ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ చార్జీలు ఏప్రిల్ 1 నుంచే పెరగాలి. కానీ, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పెంచకుండా నిలిపివేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగియడంతో టోల్ చార్జీలు పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. దాంతో ఈ చార్జీలు 4శాతం నుంచి 5శాతం మేర పెరిగాయి. ఇందుకు అనుగుణంగా ఆదాయం పెరుగుతుందని, వాహనాల రద్దీ ద్వారా వచ్చే ఆదాయం అదనంగా ఉంటుందని హెచ్ఎండీఏ- హెచ్‌జీసీఎల్‌కు చెందిన ఓ అధికారి తెలిపారు.

వంతెన పనులను త్వరగా పూర్తిచేయాలి: మంత్రి సీతక్క


విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్ రూరల్, జూన్ 12: జిల్లాలోని వంతెన, రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ, అప్పపల్లి గ్రామాల మధ్యలోగల వాగుపై రూ.1.82కోట్లతో నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులను ఆమె జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్‌లు దాసరివేణు, దీపక్‌తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంతెనపనులను సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో ఇరుగ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ మండలంలోని వాడిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో రూ.6.20లక్షలతో నిర్మించిన గదులను ప్రారంభించారు. జయశంకర్‌బడిబాటలో భాగంగా విద్యార్థులకు ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాలను అంద జేశారు. ఈసందర్భంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభమయ్యాయని అన్నారు. అర్హతగల బాలలందరు బడిలోనే ఉండాలని చెప్పారు. ప్రభుత్వపాఠశాలల్లో చదువుకున్న వారు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు అయ్యారని, పట్టుదల, నిబద్ధత ఉంటే ఏదీఅసాధ్యం కాదన్నారు. అంగన్‌వాడీలలో కూడా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెడుతున్నట్లు, దీనికోసం మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ అన్నిస్థాయిలో అంగన్ వాడీటీచర్లకు శిక్షణఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీఈవోఅశోక్, జిల్లాసంక్షేమాధికారిభాస్కర్, జడ్పీటీసీ అరిగెలనాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, అధికారులు పాల్గొన్నారు.


సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

ఆసిఫాబాద్, జూన్ 12: సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం జిల్లాపర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలో రూ.25లక్షల నిధులతో నిర్మిస్తున్న ప్రెస్‌క్లబ్ భవనానికి ఎమ్మెల్యే కోవలక్ష్మి, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, డీసీసీఅధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, జడ్పీటీసీ అరి గెల నాగేశ్వర్‌రావుతో కలిసి ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకంటే ప్రజల సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అలాగే ఇటీవల మరణించిన ఈనాడు పత్రిక వ్యవస్థాపకుడు రామోజీ రావుకు ఘన నివాళి అర్పించారు.

జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేద్దాం

వాంకిడి: జిల్లాను సమష్టి కృషతో అన్నిరంగాల్లో అభివృద్ధి చేద్దామని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మండలంలోని సవాతిగ్రామంలో రూ.5లక్షలతో నిర్మించిన ఆరోగ్యఉపకేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం రాయిసెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భీంరావు ఆశయాల వెలుగులో జిల్లాలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. కుమరంభీం చేసిన విరోచిత పోరాటం కారణంగా ఆదివాసీలు అనేక హక్కులు అనుభవిస్తున్నారని అన్నారు. త్వరలోనే జరుగనున్న కేస్లాపూర్ జాతరలో నిర్వహించే ప్రజా దర్బార్‌లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వివిధ సమస్యలపై అందిచే దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల అభివృద్ధికి ఎంతోకృషిచేసిన హైమన్‌డార్ఫ్ పేరుతో వ్యవసాయవిజ్ఞానకేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రాయిసెంటర్ పెద్దలు, పటేళ్లు, సర్‌మెడిలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.







పోడు రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే హరీష్‌బాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్ బాబు

కాగజ్‌నగర్, జూన్ 12 : పోడురైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. పోడు రైతులకు పట్టాలున్నప్పటికీ కూడా అటవీశాఖ అధికారులు భూములను తీసుకునేందుకు ప్రయత్నం చేయటం దారుణమన్నారు. పోడు రైతుల జోలికొస్తే ఊరుకునేది లేదన్నారు. తాతల నుంచి పోడు వ్యవసాయం చేసుకుంటుండగా ఇప్పుడు పోడు భూములను సర్వే చేస్తామంటూ రైతులను అధికారులు భయబ్రాంతులకు గురిచేయటం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, వీరభద్రాచారి పాల్గొన్నారు.

బడిబాటను విజయవంతం చేయాలి

బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ బడిబయట ఉన్న పిల్లలను తప్పకుండా బడిలో చేర్పించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎంఈవో భిక్షపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

కాగజ్‌నగర్: ఇంటర్ రీవాల్యుయేషన్‌లో నిబంధనలు సడలించాలని కాగజ్‌నగర్ వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుక్ డిమాండు చేశారు. విద్యార్థులు రాసిన జవాబుల్లో సున్నా మార్కులు వచ్చిన వాటినే పరిగణలోకి తీసుకోవడాన్ని వెంటనే ఎత్తివేయాలన్నారు.

కౌటాల: మండల కేంద్రానికి చెందిన గాండ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం తెలంగాణ గ్రామీణబ్యాంకు మేనేజర్ నర్సింహస్వామి మృతుడి భార్య మేఘరాణికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన పథకం కింద రెండులక్షల చెక్కును అందజేశారు.

సిర్పూర్(టి): దాడులు, ఆకస్మిక తనిఖీలను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

పెంచికలపేట: రాష్ట్రవ్యాప్తంగాపాఠశాలలు పండుగ వాతావరణంలో పునఃప్రారంభం కాగా మండలంలోని మురళీగూడలోని ప్రాథమికపాఠశాల మాత్రం ఆలస్యంగా ప్రారంభమైంది. పాఠ్యపుస్తకాలు, ఏకరూపదుస్తులు తీసుకురావడంలోనే ఆలస్యమైందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

దహెగాం: మండలకేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడకులస్తులు మంగళవారం రాత్రి ఎల్లమ్మబోనాలు ఘనంగా నిర్వహించారు.

బెజ్జూరులో భారీ వర్షం


మృతి చెందిన గేదెలు

బెజ్జూరు, జూన్ 12: బెజ్జూరు మండలంలో మంగళవారం రాత్రి భారీవర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురవడంతో పలుగ్రామాల్లో పలువురి ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. మండల కేంద్రంలోని గోల్కొండకుచెందిన అప్ప వెంకమ్మకు చెందిన మూడు గేదెలు ఇంటి సమీపంలోని రోడ్డుపై నిద్రిస్తుండగా గాలివానకు విద్యుత్‌వైర్లు తెగి మీదపడడంతో అక్కడికక్కడే మృతిచెందాయి. సుమారు లక్షరూపాయల నష్టం సంభవించినట్లు బాధితురాలు పేర్కొంది. పలుగ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపడ్డ కారణంగా మండలంలో విద్యుత్ సరఫరాకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. విద్యు త్‌శాఖ అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. కొద్ది రోజులుగా ఎండల తీవ్రత కారణంగా ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా కురిసిన వర్షం ఊరట కలిగించింది. తొలకరి వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చింతలమానేపల్లి: మండలంలో మంగళ వారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రైతులు ఇప్పటికే సాగు మొదలుపెట్టగా వర్షం కురియడంతో మరింత ఉత్సాహంతో పత్తి విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారు.



నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం



మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్

భీమారం, జూన్ 12: నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, భీమారం ఎస్ఐ రాములుతో కలిసి కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సోదాలు చేసి 17 లీటర్ల గుడుంబా, 1200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణే పోలీసు బాధ్యత అని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బాగా చదువుకోవాలని సూచించారు. ఏదైనా సమస్యలుంటే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్నిధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్, ఓటీపీ నెంబర్లు చెప్పవద్దన్నారు. గ్రామాల్లో స్వీయరక్షణ కోసం సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, ఏఎస్ఐలు శకుంతల, సంపూర్ణ, మాచర్ల, ముత్తయ్య, మహేష్‌బాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘన



స్థలంలో నుంచి తొలగించిన బోర్డు

- అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు చేస్తున్న వ్యాపారులు
- నోటీసు బోర్డు తొలగించి మరీ విక్రయాలు
- భీమారం మండలంలో రియల్టర్ల ఇష్టారాజ్యం
- ఒత్తిళ్లతో చేతులెత్తేసిన అధికారులు

మంచిర్యాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని భీమారం మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. అధికారులను ఖాతరు చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాట్లు అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్నారు. తమ దారికి రాని అధికారులను రాజకీయ బలం పేరుతో ఒత్తిళ్ల కు గురి చేస్తూ అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రంతోపాటు పక్కనున్న పోలం పల్లి గ్రామంలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయాలకు పాల్పడుతున్నారు. నిబంధనల ప్రకారం డీటీసీపీ (డిస్ట్రిక్ట్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) అనుమతులు ఉంటేనే ప్లాట్లు విక్రయించడానికి వెసులుబాటు ఉంటుంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్‌కు చెందిన పలువురు బాధ్యులే అక్రమాలకు పాల్పడుతుండడం గమనార్హం.



అక్రమ ప్లాట్లుగా పేర్కొంటూ అధికారులు ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు (ఫైల్)

ఐదెకరాల్లో వెంచర్ ఏర్పాటు..

భీమారం మండలం కేంద్రంలోని జాతీయ రహదారిని ఆనుకొని పెట్రోల్ బంక్ వెనకాల సర్వే నంబర్ 634లో ఐదు ఎకరాల్లో వెంచర్ ఏర్పాటు చేశారు. అందులో దాదాపు 70 ప్లాట్లు ఏర్పాటు చేసి, 20 ఫీట్ల రోడ్లు నిర్మించారు. డీటీసీపీ అనుమతులు లేకుండా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగవనే ఉద్దేశ్యంతో వెంచర్‌లోని ఒక ఎకరానికి నాలా కన్వర్షన్ చేయించారు. దాంతో ఆ ఎకరం వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మారింది. ఆ ఎకరాన్ని అడ్డు పెట్టుకొని మిగతా నాలుగు ఎకరాల్లో ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయాలు ప్రారంభించారు. ఎకరానికి ఉన్న నాలా కన్వర్షన్‌తో మిగతా స్థలంలోని ప్లాట్లను కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో రిజిస్ట్రేషన్లు చేయించారు. అలా 30 వరకు ప్లాట్లను విక్రయించగా, వాటికి రిజిస్ట్రేషన్ కూడా చేయించినట్లు తెలుస్తోంది. భీమారం మండల కేంద్రంతోపాటు పక్కనున్న పోలంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 20 లో కూడా ఇదే వ్యాపారుల బృందం 3.10 ఎకరాల్లో అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందులో 40 ప్లాట్లు ఏర్పాటు చేశారు.

నోటీసులు ఇచ్చాం..: వేముల శ్రీనివాస్, భీమారం పంచాయతీ కార్యదర్శి



మండల కేంద్రంలోని ఆవడం క్రాస్ రోడ్డు వద్ద హైవేను ఆనుకొని ఉన్న సర్వే నంబరులో అక్రమం గా ప్లాట్ల వెంచర్ ఏర్పాటు చేసినట్లు తెలిసి నోటీసులు ఇచ్చాం. డీటీసీపీ అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు చేశారు. దీంతో కొనుగోలు దారులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో నోటీసులు ఇవ్వడంతోపాటు స్థలంలో బోర్డు కూడా ఏర్పాటు చేశాం. అయినా పట్టించుకోకుండా ప్లాట్లు విక్రయిస్తుండడంతో ఉన్నతాధికారులకు తెలియజేశాం.

నిబంధనలు బేఖాతరు..

డీటీసీపీ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే వెంచర్ల వల్ల గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు స్థలం రూపంలో పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లుతోంది. డీటీసీపీ అనుమతులు పొందా లంటే వెంచర్ స్థలం నుంచి 10 శాతం భూమిని పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. ఆ భూమిని సదరు వెంచర్లలో నివాసం ఉండే ప్రజల ఉపయోగార్థం వినియోగిస్తారు. అలాగే వెంచర్ ఏర్పాటుకు నిర్ణీత రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అయితే అక్రమంగా వెలుస్తున్న వెంచర్ల కారణంగా అనుమతుల కోసం ఫీజు రూపేణా ప్రభుత్వ ఖజానాకు, స్థలం రూపేణ పంచాయతీలకు నష్టం వాటిల్లుతోంది. అయినా అధికారులు అక్రమ వెంచర్ల పట్ల చూసీ చూడనట్లు వ్యవహరించడం కొసమెరుపు.

నోటీస్ బోర్డు తొలగింపు..

పై రియల్ ఎస్టేట్ వ్యాపారుల బృందం పోలంపల్లి శివారులో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసిన సమాచారం అందుకున్న పంచాయతీ అధికారులు అనుమతులు తీసుకోవాలని పలుమార్లు సూచించనప్పటికీ పెడ చెవిన పెట్టడంతోపాటు ఒత్తిళ్లకు గురి చేసే ప్రయత్నం చేయగా అక్రమ ప్లాట్లు అని, ఎవరూ కొనరాదని పేర్కొంటూ స్థలంలో నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. రెండు, మూడు రోజుల్లోనే ఆ బోర్డును తొలగించిన వ్యాపారులు అక్రమంగా ప్లాట్లు విక్రయిం చేందుకు యత్నిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సగం వరకు ప్లాట్లు విక్రయించినట్లు సమాచారం. కాగాస్వయంగా పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించినా ఉన్నతాధికారులు స్పందించకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్ల ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

డ్రెయినేజీల్లో పూడికతీత పనులు ముమ్మరం



పూడిక తీస్తున్న సిబ్బంది

నస్పూర్, జూన్ 12: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 25వార్డుల్లో పెద్దగా ఉన్న డ్రెయినేజీల పూడిక తీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వార్డులో డ్రైనేజీల పూడి కతీత పనులకు మూడు ఎక్స్‌కావేటర్‌తో తొలగిస్తు న్నారు.. బుధవారం 15వ వార్డులో డ్రెయినేజీ వద్ద పిచ్చి మొక్కలు, పూడికను తొలగించారు. వార్డు ఆఫీసర్ల సమక్షంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. వర్షకాలంలో వరద నీరు ముందుకు వెళ్ళక ఇళ్ళలోకి రాకుండా ముందస్తుగా పూడికతీత పనులను చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ తెలిపారు.

ఆర్టీసీ కంట్రోలర్‌పై దాడి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 12: మంచిర్యాల బస్టాండ్‌లో డ్యూటీలో ఉన్న కం ట్రోలర్ జమా ల్‌పాషాపై బుధ వారం ఇద్దరు దాడి చేశారు. కారులో వచ్చిన ఒక మహిళ, ఒక యువకుడు బ స్టాండ్‌లో కారు పార్కింగ్ చేశారు. దీంతో కంట్రోలర్ కారు ఇక్కడ పార్కింగ్ చేయవద్దని, వచ్చి పోయే బస్సులకు ఇబ్బందిగా ఉంటుందని సూచించారు. దీంతో మహిళ, యువకుడు కంట్రోల ర్‌పై దాడి చేశారు. అక్కడున్న స్థానికులు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని డీఎం రవీంద్రనాథ్ దృష్టికి తీసుకువెళ్లడంతో డీఎం సూచన మేరకు వారిపై పోలీస్ స్టేషన్‌లో కంట్రోలర్ ఫిర్యాదు చేశాడు. ఆర్టీసీ కంట్రోలర్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎం కోరారు.

బైండోవర్ ఉల్లంఘించిన ఒకరికి జైలు శిక్ష

దండేపల్లి, జూన్ 12: బైండోవర్ ఉల్లంఘన కేసులో దండేపల్లి మండలం కొండాపూర్ చెందిన రాగం ధర్మయ్య అనే వ్యక్తికి జైలు శిక్ష పడినట్లు లక్షెట్టిపేట ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ నరసింహులు తెలిపారు. కొండాపూర్‌కు చెందిన రాగం ధర్మయ్య ఏడాది క్రితం నాటుసారా విక్రయిస్తూ పట్టుబడ్డాడు. తహసీల్దార్ ఎదుట ధర్మయ్యను బైండోవర్ చేశారు. మళ్లీ నాటుసారా అమ్ముతుండగా కేసు నమోదు చేశారు. దీంతో అతను బైండోవర్ ఉల్లంఘించినందుకు తహసీల్దార్ సంధ్యరాణి నోటిసులు జారీ చేయగా జరిమానా చెల్లించలేదు. ధర్మయ్యను రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

ఫారెస్టులో దుప్పులను వదిలిన అధికారులు

భీమారం, జూన్ 12: మండలంలోని కుందారం క్రాస్‌రోడ్డు సమీపంలో గల దాంపూర్, పోతనపల్లి, బూరుగుపల్లి ఉమ్మడి రిజర్వు ఫారెస్టులో బుధవారం చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ ఫర్గాయిన్ 19 చుక్కల దుప్పులను విడిచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుప్పులను హైదరాబాద్‌లోని డీఆర్ పార్కు నుంచి తీసుకువచ్చాని తెలిపారు. కారిడార్ అభివృద్ధే ధ్యేయంగా దుప్పులను వదలామని తెలిపారు. కార్యక్రమం లో ఎఫ్ఆర్‌వో రత్నాకర్‌రావు, డిప్యూటి ఎఫ్ఆర్‌వో సాగరిక, ఎఫ్‌బీవో దీక్ష పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీరాంపూర్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి రాజు ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్ర మంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆవుల సుధాకర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంచె భూపతి, నాయకులు గరిగంటి రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

భీమారం, జూన్ 12: భీమారం మండలంలోని బూరుగుపల్లి, భీమారంలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వేను బుధవారం ఎంపీడీవో రాథోడ్ రాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కుటుంబీకుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ఆధార్ కార్డు ద్వారా వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం బూరుగుపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు.

ఇన్‌చార్జీ ఎంపీడీవోగా శ్రీనివాస్‌రెడ్డి

హాజీపూర్, జూన్ 12: ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లగా ఇన్‌చార్జీ ఎంపీడీవోగా ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోళ్లు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 12: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నామని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఇప్పటి వరకు 24,532 మంది రైతుల వద్ద నుంచి 1,55,330 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని పేర్కొన్నారు. ఈ మేరకు 263 కోట్ల 53 లక్షల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇప్పటి వరకు 1,55,330 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన రైసుమిల్లులకు తరలించామని అదనపు కలెక్టర్ తెలిపారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

హాజీపూర్, జూన్ 12: మడుగు మల్లన్న స్థలంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. స్థానికుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నాడు పురాతన కాలం నాటి మడుగు మల్లన్న స్థలంలో పెద్దమ్మ దేవుని చెట్టు ఆవరణలో గుప్తనిధులు ఉన్నట్లు కొంతకాలంగా పుకార్లు ఉన్నాయి. గత నాలుగు రోజుల క్రితం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు వ్యక్తులు లైట్‌లు పట్టుకుని అక్కడక్కడా గుంతలు తవ్వుతున్నారని గ్రామంలో చర్చించుకుంటున్నారు. గుప్తానిధులు దొరికి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

చెన్నూరు, జూన్ 12: హోటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైనఆహార పదార్థాలను అందించాలని మున్సిపల్ అధికారులు అన్నారు. స్థానిక హోటల్లను బుధవారం మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. హయన్ బార్, రెస్టారెంట్, జీపీ మెస్‌లను తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోవడంతో హయన్ బార్,రెస్టారెంట్‌కు రూ. 3 వేలు, జీపీ మెస్ యాజమానికి రూ. వెయ్యి జరిమానా విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హోటళ్లలో పరిశుభ్రత పాటించడంతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ మహ్మద్ నవీద్ అహ్మద్, ఈఈ హరికాంత్, సిబ్బంది శ్రావణ్‌కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- కలెక్టర్ బదావత్ సంతోష్



విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

హాజీపూర్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. 2024-25 విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభంలో భాగంగా మండలంలోని ముల్కల్ల, రాపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డీఈవో యాదయ్య, డీఆర్‌డీవో కిషన్‌లతో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సహాయంతో దాదాపు 43 వేల ఏకరూప దుస్తుల జతలు తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి మండల కేంద్రంలో కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పాఠశాలల్లో నెలకొన్న మరమ్మతు పనులు, సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, ఎంపీపీ మందపల్లి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్ పట్టణ తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటు సమావేశంలో పాఠ్య, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేశారు. పాఠశాలలో గల 363 మంది విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు ఇచ్చామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, రిటైర్డ్ పీజీ హెచ్ ఎం నర్సయ్య, ఏఏపీసీ ఛైర్మన్ సంధ్యా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను మున్సిపల్ ఛైర్మన్ సుర్మిళ్ళ వేణు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మజా పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, మెప్మా రఘురాం, ఉపాధ్యాయులు పుష్పల, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్(కాసిపేట): మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణసింగ్ విద్యార్థులకు నోటు బుక్కులు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు బండ శాంకరి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. దేవాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఎంపీపీ రొడ్డ లక్ష్మీ విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు అందించారు. ఎంపీటీసీ పద్మ, ప్రియాంక, ప్రధానోపాధ్యాయుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుకు గడువు పెంపు

ఏసీసీ/శ్రీరాంపూర్, జూన్ 12: మంచిర్యాల, శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో మొదటి దఫా అడ్మిషన్‌ల ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఈ నెల 14 వరకు పొడగించినట్లు ప్రిన్సిపాల్ చందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీవీటీ ప్యాటర్న్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్‌లలో దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రతిపాదికన సీట్లు కేటాయించనున్నామని పేర్కొన్నారు. ఎలక్ట్రిషియన్ 60 సీట్లు, ఫిట్టర్ 40 సీట్లు, టర్నర్ 20 సీట్లు , ఎలక్ట్రానిక్ మెకానిక్ 24 సీట్లు, మోటార్ వెహికల్ మెకానిక్ 24 సీట్లు, వెల్డర్ 40 సీట్లు, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 24 సీట్లు, ఫ్యాషన్ డైజినంగ్ 40 సీట్లు, సోలార్ టెక్నీషియన్ 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో ఐటీఐ.తెలంగాణ. జీవో వీ.ఇన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మృతులకు నివాళులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 12: జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో కొవ్వొత్తులతోనివాళులర్పించారు. మాతా వైష్ణోదేవి ఆలయానికి బస్సులో వెళ్తున్న వారిపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 9 మంది మృతిచెందడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, కోశాధికారి సత్యపాల్‌రెడ్డి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం పెంచాలి

- నోటీసులు జారీ సరికాదు
- కలెక్టర్‌కు బాధిత రైతుల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

జైపూర్, జూన్ 12: మండలంలోని నర్వ శివారు నుంచి గోపాల్‌పూర్ శివారు వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని కోరుతూ బుధవారం కలెక్టర్ బదావత్ సంతోష్‌కు బాధితులు వినతి పత్రం అందించారు. బాధిత రైతులు మాట్లాడుతూ హైవే నిర్మాణంలో కోల్పోతున్న భూములకు నష్టపరిహారం చాలా తక్కువగా ఇస్తూ నోటీసులు జారీ చేస్తున్నారన్నారు. తమ భూములు బహిరంగ మార్కెట్‌లో ఎకరానికి రూ. 40 లక్షల నుంచి కోటి రూపాయల ధర పలుకుతుందన్నారు. భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో వేరే చోట భూములను కొనలేమన్నారు. వ్యవసాయంపై ఆధారపడి బతుకున్న తమకు నష్టపరిహారం పెంచి ఇవ్వాలని కోరారు. లేకపోతే తమ భూములను ఇవ్వమని తెలిపారు. కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలు పునఃప్రారంభం



దండేపల్లిలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

ఏసీసీ, జూన్ 12: జిల్లాలో బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. మొదటి రోజు మందకొడిగా విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. మొదటి రోజు అధికారులు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేపట్టినప్పటికీ అనేక చోట్ల విద్యార్థుల హాజరు అత్యల్పంగా నమోదైంది. జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీఎంఎఫ్‌టీ నిధులతో తరగతి గదుల్లో ఫ్లోరింగ్ పనులు పూర్తి కానందున గదులు విద్యార్థులు వినియోగించడానికి లేకుండా పోయాయి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ నిధులతో చేపడుతున్న తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు తదితర నిర్మాణాల పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. జిల్లాలో 35 నుంచి 40 శాతం విద్యార్థుల హాజరు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎండలు తగ్గకపోవడమే హాజరు తగ్గడానికి కారణంగా భావిస్తున్నారు.

దండేపల్లి: మండలంలో బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు బడిబాట పట్టారు. వేసవి సెలవులో ఆటపాటలతో గడిపిన చిన్నారులు ఇప్పుడు పుస్తకాలతో కుస్తీపట్టనున్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. దీంతో పాఠశాలలో విద్యార్థులతో సందడి నెలకొంది.

భీమారం: మండలంలో పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ప్రధా నోపాధ్యాయులు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందజేశారు. అలాగే భీమారంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల స్థాయిలో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ఆసంపల్లి ఎప్సీబాను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875
AJK-185880

VEHICLE FOR SALE

» TS-02-UB-1836 Ashok Leyland 3718iL model 2016 వాహనము దీ. 17-6-2024 న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. సెల్. 63000 34099, 88865 54747
» AP-21-TW-5910 Tata LPT 3118 TC BS III model 2012 వాహనము దీ. 17-6-2024 న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. సెల్. 63000 34099, 88865 54747
AJB-282

3 + 2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147